తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
4 ఫిబ్రవరి 2026

# కాంగ్రెస్ పార్టీలో నాయకులకు గుర్తింపు లేదు



- మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లం శ్రీనివాస్ రెడ్డి
- మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిక..

**మొయినాబాద్, ఫిబ్రవరి03, జనంసాక్షి:** కాంగ్రెస్ పార్టీలో నాయకులకు గుర్తింపు లేదని, కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారిని మర్చిపోయి టికెట్లను కొత్త వచ్చిన వారికి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయనకు మున్సిపల్ పరిధిలో అజీజ్ నగర్ లో టిక్కెట్లు ఆశించి. భంగపడి టికెట్ రాకపోవడంతో ఆయన మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో నాయకులకు గుర్తింపు లేదని తెలిపారు. ప్రజలకు అభివృద్ధి ఎక్కడ చేస్తారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా ప్రజల సమస్యలను తీర్చడంలో కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని, ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను గుర్తించి బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జయసింహ. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, కొంపల్లి అనంతరెడ్డి, నరోత్తంరెడ్డి, కొత్త మాణిక్ రెడ్డి, ముదిగొండ రవి యాదవ్, కొత్త నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### ప్రైమరీ కో ఆపరేటివ్ రైస్ మిల్లును

## తనిఖీ చేసిన అధికారులు

**యాలాల ఫిబ్రవరి 3 ( జనంసాక్షి ) :** మండల కేంద్రంలోనిరైస్ మిల్లు మెషినరీ కొనుగోలులో మాజీ ఛైర్మన్ మరియు సీఈఓ 53 లక్షల రూపాయలను దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ ఇతరుల నుండి వచ్చిన ఫిర్యాదు మేరకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ అధికారి) రాజేశ్వరి యాలాల్ ప్రైమరీ కోఆపరేటివ్ సొసైటీ రైస్ మిల్లును (నిర్మాణంలో ఉన్నది) తనిఖీ చేసి మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డిని మరియు సీఈఓ వేణులను విచారించారు.డీసీవో వికారాబాద్ నాగార్జున్ కూడా విచారణలో పాల్గొన్నారు.

### మున్సిపల్ ఎన్నికల దృశ్య పరిగి

## పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్



**పరిగి ఫిబ్రవరి 3 జనం సాక్షి :** వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు మునిసిపల్ ఎన్నికల నిర్వహణను దృష్టిలో ఉంచుకొని పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని ప్రజలకు భరోసా కల్పించడం జరిగింది. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, పరిగి పట్టణంతో పాటు సున్నిత ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్‌ను కచ్చితంగా పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ప్రజలు ఎవ్వరూ భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో అసాంఘిక చర్యలు, మద్యం అక్రమ రవాణా, నగదు పంపిణీ వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి, కుల్కచెర్ల, దోమ పోలీస్ స్టేషన్‌లకు చెందిన ఎస్.ఐలు, పరిగి సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 3 ( జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ లో పురాతన దేవాలయమైన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బిజెపి నాయకులు, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పటి కుత్బుల్లాపూర్ గ్రామంలో ఎంతో పురాతనమైన వేణుగోపాల స్వామి దేవాలయానికి గొప్ప చరిత్ర ఉందన్నారు. వందల సంవత్సరాల చరిత్ర గల దేవాలయం బ్రహ్మోత్సవాలు పాల్గొనడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఠాకూర్ రాజేంద్ర సింగ్, శ్రీరాములు గౌడ్, నల్ల లింగం గౌడ్, మనోహర్, లక్ష్మణ్, పులి బలరాం, నర్సింగ్, స్థానిక నాయకులు , భక్తులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 3 ( జనం సాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం డివిజన్ పరిధిలోని విశ్వరూపం కర్మ కాలనీలో సీఎంఆర్ ఆస్పత్రి సౌజన్యంతో గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి టిఆర్ఎస్ నాయకులు, విశ్వకర్మ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు, వృద్ధులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న సీఎంఆర్ ఆసుపత్రి, నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి దుర్గా ప్రసాద్ రెడ్డి, కాలనీ నాయకులు శ్రీనివాస్, కే నరసింహ, జీవన్ రెడ్డి, కృష్ణమాచారి, మల్లేష్, మధుసూదన్ రెడ్డి, వెంకట్, రాములు, కిరణ్, మురళి, జిలాని, గోపాల్‌రెడ్డి, సందీప్,లత,రమ పాల్గొన్నారు.

## కళాశాలకు సౌండ్ సిస్టం బహుకరణ



**కేశంపేట ఫిబ్రవరి 3 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు గ్రామ బిజెపి యువ నాయకులు పాలాది శ్రీనివాస్ సౌండ్ సిస్టం ను బహుకరించారు. కళాశాలలో విద్య , సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకరణకు సౌండ్ సిస్టంను అందజేసినట్టు శ్రీనివాస్ తెలిపారు. కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తట్టేపల్లి నరసింహ, దానగళ్ళ మహేష్, ప్యారసాని శివ, కాడెమోని నాగేష్, నాగేష్ పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందనలు

### అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ వద్దేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వక భేటీ



**ఉప్పల్ ఫిబ్రవరి 03 (జనంసాక్షి):** ఉప్పల్ ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వద్దేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం, సమాజాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల విజయవంతమైన అమలులో మీడియాపాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షుడి తొలి తెలంగాణ పర్యటనకు ఘన స్వాగతం పలుకుదాం



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి3(జనంసాక్షి):** బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తెలంగాణ రాష్ట్రానికి తొలిసారిగా రానున్న సందర్భంగా, మంగళవారం కాటేదాన్‌లోని అయ్యప్ప ఆలయం సమీపంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆయన ఫిబ్రవరి 4న ఉదయం 11.గంలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్న నేపథ్యంలో ఘన స్వాగతం పలకాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశానికి కడ్డం సుధాకర్ , జోగు రవికుమార్ హాజరయ్యారు. సమావేశంలో సూరెడ్డి వినయ్ రెడ్డి మాట్లాడుతూ గగన్‌పహాడ్ నుండి శంషాబాద్ విమానాశ్రయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి బీజేపీ శక్తి, ఐక్యతను ప్రజలకు చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో లావుల భాస్కర్ , అడికె మహేందర్, బొమ్మ రాజు నర్సింహ, వెంకట్ రమణ గుప్తా, ఎన్. మురళీధర్ రెడ్డి, జి. శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్ సర్కిల్‌లో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు

### ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు



**అబ్దుల్లాపూర్మేట్, ఫిబ్రవరి 03(జనంసాక్షి):** నాగోల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి కి ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను కాలరాస్తోందని తీవ్రంగా విమర్శించారు.ఈ కొత్త లేబర్ కోడ్‌లతో కార్మికులకు సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, కనీస వేతనాలు అడిగే హక్కు లేకుండా పోయాయని, యాజమాన్యం చెప్పిందే చట్టంగా మారేలా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిబంధనలను మార్చారని ఆరోపించారు. ఫలితంగా కార్మికులను రోడ్డున పడేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కావున ఈ నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా జిహెచ్ఎంసి పరిధిలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు ఇప్పటికీ పర్మినెంట్ ఉద్యోగ హోదా లేకపోవడం, కనీస వేతనాలు లేకుండా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలోనే కొనసాగించడం అన్యాయమని అన్నారు. ఔట్‌సోర్సింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు పిలుపునిచ్చింది.

## మణికొండ మున్సిపల్‌లో అవకతవకలపై విజిలెన్స్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి3(జనంసాక్షి):** మణికొండ మున్సిపల్ కౌన్సిల్‌లో గడచిన ఐదు సంవత్సరాల్లో చోటుచేసుకున్న పలు అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాల ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులతో కలిసి డైరెక్టర్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏ.ఆర్. శ్రీనివాస్ ఐపీఎస్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. నెమలి నగర్‌లో ప్రభుత్వ నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించినప్పటికీ పలు ఇండ్లకు ఇంటి నంబర్లు కేటాయించకపోవడంతో ఆస్తి పన్ను రూపంలో ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే టీడీఆర్లు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ, ఇంజినీరింగ్ విభాగంలో జరిగిన అవకతవకలు, రూ.5 కోట్ల అంచనాతో ప్రారంభమైన మున్సిపల్ ఆఫీస్ భవన నిర్మాణ వ్యయం రూ.18.50 కోట్లకు పెరగడం, లక్ష్మీ నగర్--అంజలి గార్డెన్స్ రోడ్డు నిర్మాణంలో జరిగిన అక్రమాలపై విచారణ కోరారు.ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్, గుట్టమీద నరేందర్, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, భానుచందర్, జైరామ్, షేక్ ఆరిఫ్, సుమ నళిని, బాబురావు, సయ్యద్ రఫీక్, మంజుల, దేవి ప్రియా, బాలాజీ, ఎర్రోళ్ల నగేశ్, మొహమ్మద్ దస్తగిరి పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

### కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ ఫిబ్రవరి 03 (జనంసాక్షి) :** ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతూనే ఉన్నాయి.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.ఉప్పల్ డివిజన్ లోని గాంధీ నగర్ మార్కెట్ కాలనీ పెద్దలు హనుమంత్ రెడ్డి, జి అబ్రహం, బాలరాజు, నర్సింగ రావు, అమరనాథ్, గాంధీ నగర్ యూత్ అసోసియేషన్ యువకులు శేఖర్, శివకు మార్, సాయి రెడ్డి, మనోజ్, చింతా భరత్, నర్సింహ,మల్లేష్, చిన్న,మహేందర్, దేవేందర్,శివ, కిరణ్, క్రాంతి, మల్లి కళ్యాణ్, భాస్కర్, అంబికా, అశ్విని కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ప్రతి ఒక్కరికీ పరమేశ్వర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బజార్ జగన్నాథ్ గౌడ్ , ఉప్పల్ ఏబ్లాక్ఎస్‌సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ, కంది శ్రవణ్ రెడ్డి విజయ్ కుమార్, రాజన్న, జావిద్, గోరిగె జహంగీర్, పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణపై శ్రద్ధ వహించాలి



**కేశంపేట, ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** నర్సరీలో మొక్కల సంరక్షణపై సిబ్బంది శ్రద్ధ వహించాలని సర్పంచ్ సుజాత హనుమంతు నాయక్ అన్నారు. దేవుని గుడి తండా గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నర్సరీ పనులను ఆమె పరిశీలించారు. కవర్లలో మొక్కలు ఏపుగా పెరగడానికి సకాలంలో ఎరువులను వేయడంతో పాటు నీటిని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రమేష్, నాయకులు వి. కిషన్ నాయక్, తుకారాం, జయరాం, రాజు, సచిన్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పంతం నువ్వా నేనా

### శ్రీనివాస్ రెడ్డి.....వాసెస్...డాక్టర్ సంపత్ కుమార్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్.. బిఆర్ఎస్ మధ్యనే పోటీ





**తాండూరు ఫిబ్రవరి 3(జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బిఆర్ ఎస్ పార్టీ మధ్య లోనే పోటీ నెలకొంది. మున్సిపల్ ఎన్నికల్లో పట్టణంలోని 36 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలప రిచిన అభ్యర్థులు 36 వార్డు బరిలో నిలిచారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 36 కౌన్సిల్ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా ఆర్టీఏస్ సీఈవో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా డాక్టర్ సంపత్ కుమార్ నిలిచారు. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో పంతం నువ్వా నేనా అనే విధంగా ప్రచారం కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను అధిక స్థానాల్లో గెలిపించుకునేందుకు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి రాత్రి పగలు అని తేడా లేకుండా శయా శక్తుల కృషి చేస్తున్నారు. డాక్టర్ సంపత్ కుమార్ తనదైన శైలిలో అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేస్తున్నారు. దీంతో తాండూర్ పట్టణంలో డాక్టర్ సంపత్ కుమార్ వర్సెస్ శ్రీనివాసరెడ్డి మధ్యనే పోటీ నెలకొంది అన్నట్టుగా ఉంది. ఈ మధ్యకాలంలోనే డాక్టర్ సంపత్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేశారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డితో జతకట్టారు.బిఆర్ఎస్ పార్టీ బలపరచిన కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతు ఇస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరి పంతం నెగ్గుతుంది వేచి చూద్దాం.

# బిఆర్ఎస్ పార్టీతోనే పట్టణ అభివృద్ధి సాధ్యం

- 36 వార్డులలో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు విజయం ఖాయం
- చైర్మన్ పీఠం బిఆర్ఎస్ కైవసం పక్కా
- గెలుపు గుర్రాలకే బిఫామ్‌లు
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి





**తాండూరు ఫిబ్రవరి 3(జనంసాక్షి):** పట్టణ ప్రగతి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యపడుతుంది అని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో ని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కౌన్సిలర్ అభ్యర్థులకు బీ ఫామ్ లు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ..పట్టణంలోని 36 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. 36 వార్డులలో బిఆర్ ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు ఘన విజయం ఖాయమన్నారు. బీఆర్ ఎస్ పార్టీ మునిసిపల్ ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధించి మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగురవేస్తామన్నారుఅదేవిధంగా మున్సిపల్ చైర్మన్ పీఠం బిఆర్ఎస్ కైవసంపక్క అన్నారు. పార్టీ నుంచి కోఆప్షన్ సభ్యులుగా నలుగురిని నామినేట్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.మైనారిటీ కోటాలో ఇర్ఫాన్ మహిళా కోటాలో సంగీత టాకూర్ .మునిసిపల్ వ్యవహారా లలో అనుభవం ఉన్న కోటాలో రాము ముదిరాజ్ ను ఎంపిక చేయడం జరిగిందన్నారు.మరొక కోఆ ప్షన్ సభ్యుడిని ఎన్నికల తరువాత ఎంపిక చేస్తామ ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీశైల్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**కేశంపేట, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) :** మండల పరిధిలోని దేవుని గుడి తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ సుజాత హనుమంత నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. వైద్య శిబిరంలో షాద్ నగర్ పట్టణం విజయ కార్డియాక్ హాస్పిటల్ డాక్టర్ చందులాల్ రాథోడ్ రోగులకు గుండె, బిపి, షుగర్ వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. వైద్య శిబిరంలో మొత్తం 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామస్తులకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ సుజాత హనుమంత్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. కిషన్ నాయక్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్లడ్ బ్యాంక్ కాలనీలో విద్యుత్ సమస్యకు

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఫిబ్రవరి 03 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ లోని బ్లడ్ బ్యాంక్ కాలనీలో గత కొంత కాలంగాలో వోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉండటం తో గృహాలలోని ఎలక్ట్రానిక్ పరికరాలు దెబ్బతినడం, ఫ్యాన్లు, మోటార్లు సరిగా పనిచేయక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను స్థానికులు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించారు. విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి పరిస్థితిని పరిశీలించిన కార్పొరేటర్ గారు శాశ్వత పరిష్కారంగా నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారు. దీంతో కాలనీలో విద్యుత్ సరఫరా మెరుగుపడి వోల్టేజ్ సమస్య పూర్తిగా తగ్గింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం తమ బాధ్యత అని, ప్రతి కాలనీలో మెరుగైన మౌలిక సదుపాయాలు అందించే దిశగా కృషి కొనసాగుతుందని వారు తెలిపారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఖాదర్ అలీ, లైన్ మ్యాన్ అశోక్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, బీజేవైఎం అధ్యక్షులు అఖిలేష్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతరిక్ష పరిశోధన కేంద్రం సందర్శనకు

### సుజల్ సింగ్ ఎంపిక



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** రాజేంద్రనగర్ మైలార్ దేవుపల్లి డివిజన్ పద్మశాలిపురంలోని సాయి గ్రామర్ హై స్కూల్ విద్యార్థి సుజల్ సింగ్ హాంకాంగ్ లోని అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం సందర్శనకు ఎంపికయ్యాడు. హైదరాబాద్ లోని క్యాట్ అకాడమీ నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో టాప్‌టెన్‌లో మొదటి ర్యాంకు సాధించడంతో ఈ అవకాశం లభించిం దని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ. శ్రీలక్ష్మి తెలిపారు. అదేవిధంగా, కె. వీర్, పి. లాస్య శ్రీ, హిమాన్స్ భయాన్ లు ఢిల్లీ, కలకత్తాలోని జాతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రాలకు, మరో 9 మంది బెంగళూరులోని జాతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రానికి ఎంపికయ్యారు. అలాగే 14 మంది విద్యార్థులు హైదరాబాద్ బిర్లా ప్లానెటేరియం సందర్శనకు ఎంపికయ్యారు. మొత్తం 27 మంది విద్యార్థులు వివిధ అంతరిక్ష పరిశోధన కేంద్రాలకు ఎంపి కవ్వడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దుతున్న క్యాట్ అకాడమీ చైర్మన్ డా. అన్వర్‌కు ప్రధానోపాధ్యాయురాలు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా తమ పాఠశాల నుంచి హాంకాంగ్ అంతరిక్ష కేంద్రానికి విద్యార్థులు ఎంపికవుతుండటం గర్వకారణమని ఆమె అన్నారు.

## కార్మికులకు కనీస వేతనం 26000 అమలు చేయాలి



**హయత్ నగర్, ఫిబ్రవరి 03 (జనంసాక్షి):** హయత్ నగర్, ఎల్బీనగర్ సర్కిల్ ల పరిధిలోని జిహెచ్ఎంసి కార్మికులను కలిసి ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జిహెచ్ఎంసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆలేటి ఎల్లయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు చింతపల్లి కృష్ణయ్య లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26000 నిర్ణయించాలని, జిహెచ్ఎంసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మూర్తి, జిహెచ్ఎంసి కార్మికులు, పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో మైనర్ బాలుడు అదృశ్యం




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి3(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం గొల్లపల్లి గ్రామం, ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న 16 ఏళ్ల మైనర్ బాలుడు రాజ్‌వీర్ హరిజన్ అదృశ్యమైన ఘటనపై పెద్దషాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకారం బాలుడి తల్లి ప్రభాబాయి(41) ఫిర్యాదు మేరకు ఆమె కుటుంబం గత రెండు సంవత్సరా లుగా ఇందిరమ్మ కాలనీలో నివసిస్తోంది. ఫిర్యాదిదారులికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఫిబ్రవరి 2న ఉదయం 8 గంటల సమయంలో పెద్ద కుమారుడు రాజ్‌వీర్ ఇంటి నుంచి పని నిమిత్తం వెళ్లిపోయాడు. అయితే అదే రోజు సాయంత్రం 6 గంటల సమయంలో తల్లి ఇంటికి చేరుకున్నప్పటికీ, రాజ్‌వీర్ ఇంట్లో కనిపించలేదు. అప్పటి నుంచి చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల వద్ద వెతికినా అతని ఆచూకీ లభించలేదు. తప్పిపో యిన బాలుడు సుమారు 5 అడుగుల ఎత్తు, నలుపు రంగు కలవాడు, తెలు గు, హిందీ భాషలు మాట్లాడగలడు. అదృశ్యమైన సమయంలో క్రీమ్ కలర్ టీషర్ట్, వైట్ కలర్ జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## మొయినాబాద్ మున్సిపాలిటీ పై బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తాం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి
- బీఆర్ఎస్ అభ్యర్థులకు భీ-ఫామ్ ల అందజేత..

**మొయినాబాద్, ఫిబ్రవరి 03, (జనంసాక్షి):** మొయినాబాద్ మున్సిపాలిటీ పై బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న 26 మంది అభ్యర్థులకు మొయినాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంత రెడ్డి అభ్యర్థులకు భీ-ఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని మున్సిపాలిటీపై బీఆర్ఎస్ పార్టీ జెండా రెపరెపలాడే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త నరసింహారెడ్డి, మొయినాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ పై బీఆర్ఎస్ జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేయాలి

### బీ ఫారమ్‌లు అందుకున్న బిఆర్ ఎస్ కౌన్సిలర్లు

### మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు ఫిబ్రవరి 3(జనంసాక్షి):** మున్సిపల్ పై బీఆర్ఎస్ జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఆయన నివాసంలో బీఫారమ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు అభివృద్ధికి నిజాయితీగా పనిచేసే నాయకులను పార్టీ గుర్తించి అవకాశం ఇచ్చిందని ఆయన తెలిపారు.ప్రతి వార్డులో ప్రజల సమస్యలపై స్పష్టమైన అవగాహనతో అభ్యర్థులు ముందుకు సాగాలని సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల న్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.తాండూరు మున్సిపాలిటీలో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు



**శామీర్ పేట్, జనవరి 3(జనంసాక్షి):** ప్రభాకర్ గౌడ్ కు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు శామీర్ పేటలో ఘనంగా జరిగాయి. శామీర్‌పేటలోని ఎన్ పి జి డ్రీమ్ వ్యాలీ నందు ఉదయం నుండి సాయంత్రం వరకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సందడిగా మారింది. ప్రభాకర్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువకులు, అభిమానులు రక్తదానం చేశారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నక్క ప్రభాకర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. తన జన్మదిన వేడుకల్లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట, ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేట మండలం అలియా బాద్ కు చెందిన ముద్దపురం భాను ప్రసాద్ గౌడ్ జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు ముద్దపురం కృష్ణ గౌడ్- లావణ్య దంపతులు, కుటుంబ సభ్యులు జయ ప్రభ, భరత్ గౌడ్, రోహిత్ గౌడ్, శ్రీజ గౌడ్ లు అన్నదానం చేపట్టారు. అలాగే శామీర్ పేట కు చెందిన కీ. శే బత్తిని ఈశ్వర్ గౌడ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, లక్కోజు దుర్గాషణ- పద్మావతి దంపతులు, బిక్షపతి, భాస్కర్ గౌడ్, అలాగే జ్యోతి, అరుణలు అన్న దానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

### వెల్ చాల్ గ్రామ శివారులో ఉన్న హాకీ మల్లన్ బాబా ఉర్సు కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచి కావలి శ్రీనివాస్



**మోమిన్ పేట ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** వెల్చల్ దుర్గం చెరువు గ్రామ శివారు లో ఉన్న హాజీ మల్లన్ బాబా ఉర్సు ఉత్సాహం అంగరంగ వైభవంగా సోమవారం రాత్రి జరిగింది ఆలయ ప్రతిష్ఠాపకుడు కథల అంజయ్య ఆధ్వర్యంలో గ్రామం నుండి గంధం ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ శివారులో ఉన్న హాజీ మల్లన్ బాబా దర్గాకు తెల్లవారుజామున భారీ ఊరేగింపుతో బాణాసంచా పేలుస్తూ భాజా భాజా భాజంత్రీ భక్తి కీర్తనల పాటలతో రెండు గ్రామాలు మా రూమ్ గ్రామస్తులు రాజకీయాలకతీతంగా ప్రతి పార్టీకి చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు కులముతాల భేదాలకు అతీతంగా అందరూ గంధం ఉత్సవంలో పాల్గొన్నారు. దర్గా కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం చేపట్టా రు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కావలి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మానవుడు దైవచింతన కలిగి ఉండాలని దైవచింతన కలిగి ఉంటే మనసు ప్ర శాంతం ఉంటుందని ఆయన తెలిపారు యువత తెలుగు వ్యసనాలకు అల వాటు పడకుండా కొంత సమయం నయం దైవచింతలలో పాల్గొనాలని సమాజం అప్పుడే బాగుపడుతుందని దేవుడు అంతా సమానమని ఆయన అన్నారు.

### పులుమామిడి గ్రామంలో10వ వార్డులో

## సీసీ రోడ్ల పనులుప్రారంభించిన గ్రామ సర్పంచ్ దాన నర్సింలు..!!

**నవాబుపేట్, (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తుందని ప్రజలకుఅండగా ఉంటుందని గ్రామ సర్పంచ్ దాన నర్సింలు మంగళవారం 10.వ వార్డులో సిసి రోడ్లను పనులను ప్రారంభించినారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా ఎలాంటి ఇబ్బందులు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేదోడుగా ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉంటుందని ఆయన అన్నారు. నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య మాట్లాడుతూ నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పుడు అండగా ఉంటున్నామని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ వీధి దీపాలు ఎక్కడ ఏ సమస్య ఉన్న మనకు అండగా తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉంటున్న అని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలన్నీ 2,సంవత్సరాలు లోపు పూర్తి చేస్తానని గ్రామ సర్పంచ్ దాన అన్నారు. నూతనంగా సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే గ్రామంలో సిసి రోడ్డు, డ్రైనేజీ, వీధి దీపాలు, సి సి కెమెరాలు, మంచినీటి సమస్య ఒక సంవత్సరంలోనే పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. గ్రామంలోని పింఛన్లు వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ప్రతి ఒక్కరికి ఆరు నెలల లోపు పింఛన్లు వస్తాయని ఆయన అన్నారు. గ్రామంలోని ఇప్పటివరకు 40 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినవి అందులో 25 నిర్మాణంలో కొనసాగుతున్నాయని అని ఆయన అన్నారు. మిగతా ఇండ్లు అతి తొందరలో నిర్మించే విధంగా ప్రయత్నం చేస్తామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చి ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా చేస్తామని ఆయన అన్నారు. గ్రామం పంచాయతీ కార్యదర్శి నితిన్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని ఇంటి టెక్కు పూర్తి చేయాలని ఆయన అన్నారు. గ్రామంలోని వీధి దీపాలు డ్రైనేజీ, గ్రామం లో నీ సమస్యలు పూర్తి చేస్తామని ఆయన అన్నారు. సిసి రోడ్లు పనులను ప్రారంభించిన సందర్భంగా ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బుర్జికింది నాగిరెడ్డి, పంచాయితీ వార్డు సభ్యులుఊరెళ్ళా , రామలక్ష్మి, సుధాకర్,హరి ప్రసాద్,పాపయ్య, నవనీత,మాధురి, పద్మమ్మ, కాంట్రాక్టు రాజేందర్ రెడ్డి, గ్రామ యువజన సంఘాల నాయకులు, అంతిరెడ్డి గారి బుచ్చిరెడ్డి, దాన అంజయ్య, అనిల్,చించల్పేట్ లక్ష్మణ్, ఊరెళ్ళ శ్రీనివాస్, డీజే శేఖర్, పురుషోత్తం, రాజు, ఊరెల్ల గోపాల్, రాములు, అశోక్, దామరగిద్ద లక్ష్మణ్, శ్రీనివాస్, పులుసు మామిడి రవీందర్, లక్ష్మగల రాములు, లక్ష్మణ్, సూట్టకుల రాజు, నక్క కిష్టయ్య, అల్లపు మానేయ, బుచ్చయ్య, పంచాయతీ కార్మికులు, గోపాల్, శ్రీనివాస్, విట్టల్, యేసయ్య, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



## వార్డు అభివృద్ధి చెందాలంటే సమర్థుడైన

- సాయప్పను అదరించాలి
- 8వ వార్డులో సాయప్ప గెలుపు కోసం ముమ్మర ప్రచారం
- ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి
- వార్డు నాయకులు మోసిన్‌తో భేటీ



**తాండూరు ఫిబ్రవరి 3(జనంసాక్షి):** తమ వార్డు అభివృద్ధి చెందాలంటే సమర్థుడైన సాయప్పను అదరించాలని ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సాయప్ప గెలుపును కాంక్షిస్తూ ఆర్బీఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బుయ్యాన్ని శ్రీనివాస్ రెడ్డి వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ అభ్యర్థికి మద్దతు తెలపాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా వార్డులోని ప్రముఖ వ్యక్తి మోసిన్‌ను శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వార్డులో సాయప్ప గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని, అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. వార్డు అభివృద్ధి చెందాలంటే సమర్థుడైన అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.అనంతరం వార్డులో కొనసాగిన ప్రచార కార్యక్రమంలో అభ్యర్థి సాయప్పతో పాటు నాయకులు మహిపాల్ రెడ్డి, అయ్యూబ్, షోయబ్ , ఇతర ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. వార్డు ప్రజలు అభ్యర్థికి ఘనస్వాగతం పలికి తమ మద్దతును ప్రకటించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**బొంరాస్‌పేట, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని స్వామి వివేకానంద పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.పాఠశాలకు చెందిన విద్యార్థులు ఒకరోజు పాటు ఉపాధ్యాయులుగా మరి తోటి విద్యార్థులకు బోధించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శ్రీ య,ఉపాధ్యాయులుగా శ్రీజ, అతిఫా,భానుప్రియ,సాత్విక,అభినవ్, కార్తికేయ సాయి చరణ్,బద్రీనాథ్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నర్సింలు, ప్రధానోపాధ్యాయురాలుచంద్రకళ,ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## సొంతగూటికి .....వర్త్య విఠల్ నాయక్

### కాంగ్రెస్ పార్టీకి షాక్... బీఆర్ఎస్‌లో చేరిన విఠల్ నాయక్



**తాండూరు ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీని వీడి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పైలెట్ రోహిత్ రెడ్డి గారు విఠల్ నాయక్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ విఠల్ నాయక్‌కు ప్రజల్లో మంచి గుర్తింపు ఉందని, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చేసిన అనుభవం పార్టీకి ఉపయోగపడుతుందని అన్నారు. విఠల్ నాయక్ మాట్లాడుతూ, పైలెట్ రోహిత్ రెడ్డి నాయకత్వంపై నమ్మకంతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వరాల శ్రీనివాస్ రెడ్డి, విఠల్ నాయక్ కూతురు ప్రశాంతి తదితరులు ఉన్నారు.

## సమాజంలో దాతలు ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

- టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్
- పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ పంపిణీ



**బొంరాస్ పేట,దుద్యాల(జనంసాక్షి):** సమాజంలో దాతలు ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ అన్నారు.మంగళవారం దుద్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో కరన్ కోట గ్రామానికి చెందిన దాత దేవరకొండ ప్రవీణ్,వైద్యులు ఎస్.ఆర్.పి.వీరేశం గౌడ్ సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్ ప్రశ్నాపత్రాల పుస్తకాలను పంపిణీ చేశారు.అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు ధైర్యంగా ఎదుర్కొనేలా మాడల్ పేపర్స్ ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కోశాధికారి గౌరారం గోపాల్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు మల్లప్ప,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్నాపూర్ డప్పు దరువులతో మైసమ్మ జాతర..!!

**నవాబుపేట్, ఫిబ్రవరి 3(జనంసాక్షి):** తెలంగాణలో సాంప్రదాయబద్ధంగా,గ్రామ ప్రజల ఆరాధ్యదైవం గ్రామ దేవతలను కొలుస్తారు అందులో భాగంగా మైసమ్మ జాతర భక్తిశ్రద్ధలతో, అమ్మవారికి నైవేద్యం సమర్పించి, మొక్కులు చెల్లించుకుంటారు. నవాబుపేట మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామాల్లో సర్పంచ్ కౌకుంట్ల అరుణ బంధయ్య గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మైసమ్మ జాతర ఉత్సవం ఘనంగా జరిగాయి. అమ్మవారికి బోనాలు తీసి నైవేద్యాలు సమర్పించారు. బోనాల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు,డప్పు చప్పుళ్లతో ఊరేగింపు నిర్వహించారు. ఈ మైసమ్మ జాతరకు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జి పామేనా భీమ్ భరత్ నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, వెళ్లకుండా గ్రామ సర్పంచ్ కావలి కొండల్ యాదవ్, పులు మామిడి, మండల అధ్యక్షుడు వట్టిమినపల్లి ప్రభాకర్ రెడ్డి, శివ ప్రసాద్, సర్పంచి దాన నర్సింలు, పూలపల్లి సర్పంచ్ యావపూర్ గ్రామ సర్పంచ్ శివనీలా లక్ష్మణ్లు, ఆయా గ్రామాల సర్పంచులు వాడు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించి చేవెళ్ల నియోజకవర్గం, గ్రామాల ప్రజలు చల్లంగా చూడాలని మొక్కులు



మొక్కుకున్నారు.

**ప్రకృతి విపత్తుల ముప్పు పొంచి ఉంది'....!!**

మైసమ్మ జారతలో భవిష్యవాణికి ఎంతో ప్రముఖ్యత ఉంటుంది. జాతరలో అమ్మవారి వద్ద ప్రత్యేక పందిరి ఏర్పాటుచేసి అమ్మవారి ఎదురుగా పచ్చికుండపై కొత్తచాటను ఉంచి దానిపై ఎర్రుల అమ్మవారి పూనకంతో భవిష్యవాణిని వినిపించడం సంప్రదాయం కాగా నాటి భవిష్యవాణిలో ప్రకృతి విపత్తుల ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు. అమ్మవారి గర్భగుడి వానకు తడుస్తూ ఎండకు ఎండుతూ చీకట్లో ఉంచుతున్నారని, అలా కాకుండా గర్భగుడిని పునరుద్ధరించాలని, నిత్యం గండదీపం వెలిగేట్టు చూడాలని సూచించారు. విపత్తులు తొలగిపోవడానికి ప్రత్యేక పూజలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ బంధయ్య గౌడ్, ఉపసర్పంచ్ బేగరి సంజీవులు, తలారి ఆశీర్వాదం, యాదయ్య,డాగన్న, వెంకటయ్య, సురేష్, పసుల నర్సింలు, లక్ష్మణ్, హనుమంతు, చంద్రశేఖర్, బేగా రీనరసింహులు, సిద్దులూరి రమేష్, రత్నం, బంద య్య,చెప్పారు గ్రామం పంచా యతీ వార్డు సభ్యులు,గ్రామ మాజీ సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు, శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచి గోపాల్ గౌడ్,మండలానికి చెందిన ఆయా గ్రామాల సర్పంచ్ లు,మండల వివిధ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు చూసి ఆశీర్వదించండి

**24వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి సాహూ శ్రీలత లక్ష్మీ కాంత్**



**తాండూరు ఫిబ్రవరి 3(జనంసాక్షి):** అభివృద్ధి పనులు చూసి ఆశీర్వదించాలని 24వ వార్డు బిజెపి కౌన్సిలర్ సాహూ శ్రీలత లక్ష్మీ కాంత్ కోరారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని తాను పోటీ చేస్తున్న 24వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 24వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి సాహూ శ్రీలత లక్ష్మీ కాంత్ మాట్లాడుతూ గతంలో కౌన్సిలర్ గా ఉన్నప్పుడు 24వ వార్డుకాలనీలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈసారి గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతోనే మరోసారి పోటీ చేస్తున్నా నని తెలిపారు. గతఅభివృద్ధిని చూసి.. ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు అలంపల్లి శ్రీనివాస్, శేఖా పురం ఆంజనేయులు, లక్ష్మీకాంత్ ఉన్నారు.

## ఆశతో కాదు ఆశయంతో వస్తున్న

**మున్సిపల్ రెండవ అభ్యర్థి ముదిగొండ సుశీల జంగం యాదవ్**



**మొయినాబాద్ ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** ఆశతో కాదు ఆశయంతో వస్తు న్నా నని మొయినాబాద్ మున్సిపల్ రెండవ కౌన్సిలర్ అభ్యర్థి ముదిగొండ సుశీల జంగం యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మొయినాబాద్ టిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి అభ్యర్థికి బీ ఫామ్ అంద జేశారు. ఈ సందర్భంగా ముదిగొండ సుశీల జంగం యాదవ్ మాట్లాడు తూ.. ఆశతో కాదు ఆశయంతో వస్తున్నానని తనను గెలిపిస్తే వార్డు అభి వృద్ధికి విశేష కృషి చేస్తానని ఆమె తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అదృష్టానం తనపై నమ్మకంతో బీఫామ్ కేటాయించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గత పాలకుల కంటే తనపై ఎంతో విశ్వాసముంచి గెలిపి స్తారని ఆశిస్తున్నానని ఆమె వివరించారు. మొయినాబాద్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్

- మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు
- ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలీ
- శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత
- కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి
- ఎస్ఐ, జీ.వి.సత్య నారాయణ



**కొడంగల్, ఫిబ్రవరి 03 (జనంసాక్షి);** జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల నిర్వహణను దృష్టిలో ఉంచుకొని కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ఎన్నికల సమయంలో శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహిం చేందుకు పోలీస్ శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని ప్రజలకు భరోసా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా జరిగేలా అన్ని భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా పోలీస్ శాఖకు సహకరించాలని, ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించినట్ల యితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, శాంతియుత వాతా వరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిం చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, కొడంగల్ ఎస్.ఐ సత్య నారాయణ, కొడంగల్ సర్కిల్ పోలీస్ సిబ్బంది, ఏఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకీ రాజీనామా చేసిన జెలమోని మాధవి రవీందర్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 3(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చివరి నిమిషం వరకు బీఫామ్ ఇస్తామని మోసం చేశారని మాల్ రెడ్డి వైఖరి నిరసిస్తూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ 6 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జెలమో ని మాధవి రవీందర్ కాంగ్రెస్ పార్టీ కీ రాజీనామా చేసారు. గత నెల జనవరి 19న టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్, టిడిపికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 6వార్డులో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ బీఫామ్ హామీ తోనే మున్సిపల్ లో నామినేషన్ వేసామని, చివరి నిమిషంలో మోసం చేశారని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరిగిందని, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుస్తామని దిమా వ్యక్తం చేశారు.

## శ్రీ శైవ క్షేత్ర వనితా శక్తి ఉప్పల్ డిపో డివిజన్ ఆద్వర్యంలో

- ప్రతి నెల అమ్మవార్లకు ఒడి బియ్యం
- శ్రీశ్రీశ్రీ శివస్వామి ఆద్వర్యంలో వనితా శంఖారావం
- 1,51,116 మంది భక్తులచే ఫిబ్రవరి 22న

**బోడుప్పల్ (జనంసాక్షి):** వాసవి ఇంటర్నేషనల్ పరివార్ మహిళా విభాగ్ తెలంగాణ రాష్ట్ర శాఖ నిర్వహిస్తున్న వనితా శంఖారావం శ్రీ శైవక్షేత్ర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శివస్వామి ఆద్వర్యంలో సుమారు ఒక లక్షా యాభై వేల మందితో సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో ఫిబ్రవరి 22న పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ శైవ క్షేత్ర వనితా శక్తి శ్రీ శైవక్షేత్ర వనితా ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ ధర్మ శిరోమణి అవార్డు గ్రహీత అయిత హైమ ఆద్వర్యంలో ఉప్పల్ డిపో డివిజన్ బద్దానగర్ మహిళలు సనాతన ధర్మరక్షణ కోసం ప్రతి నెల అమ్మవార్లకు ఒడి బియ్యం సమర్పిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉప్పల్ చెరువు కట్ట మైసమ్మ అమ్మవారికి బద్దానగర్ కాలనీ మహిళలు ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మాన్ని కాపాడాడడం కోసం మన అమ్మ మన సారె మనసారా అనే మహత్తర కార్యక్రమాన్ని తలపెట్టామని పురాతన గుళ్లను సందర్శిస్తూ అమ్మ వార్లకు ఒడి బియ్యం పోస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 22న సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న వనితా శంకారావంలో ద్వీప వర్ణన, భగవద్గీత, శివ సహస్రనామ పారాయణాలు, హనుమాన్ చాలిసా పాల్గొనే అవకాశం కల్పిస్తున్నారు. పూజలో పాల్గొనే మహిళలకు పసుపు, కుంకుమ,పూజ పుస్తకం,పేపర్ ప్లేట్లు,మంచి నీరు కల్పిస్తున్నారని,ఇంటి నుండి పండ్లు,పూలు,గందం,కర్పూరం,తమలపాకులు,హారతి ప్లేట్లు స్వయంగా వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బుద్దానగర్ అద్యక్షురాలు వంచ ప్రభావతి,జనరల్ సెక్రటరీ బొద్దిరెడ్డి శోభారాణి, ట్రెజరర్ వంచ రమ్య,సభ్యులు జీవన జ్యోతి, ఊర్మిల,ప్రేమలత, సుదేశ్న, కె.స్రవంతి, ఎస్.మహేశ్వరి,కె.చైతన్య రెడ్డి,జ్యోతి,కె.రాజి, జి.స్వప్న,పద్మ, సరళ,అక్షయ,గీత తదితరులు పాల్గొన్నారు.



## సియం కప్ టోర్నమెంట్‌లో ప్రతిభ చాటిన

**హయత్ నగర్ జడ్ పిహెచ్ ఎస్ విద్యార్థులు**



**హయత్ నగర్,(జనంసాక్షి):** హయత్ నగర్‌లోనివార్డ్ అండ్ డిడ్ పాఠశాలలో జరిగిన సీఎం కప్ టోర్నమెంట్స్‌లో హయత్ నగర్ జెడ్ పిహెచ్ఎస్ విద్యార్థులు ప్రతిభ చాటారని మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. కబడ్డీ బాలికలు మొదటి స్థానం, వాలీబాల్ బాలురు మొదటి స్థానం, వాలీబాల్ బాలికలు రెండవ స్థానం, ఫుట్ బాల్ బాలురు మొదటి స్థానములలో నిలిచారని హయత్ నగర్ జోనల్ కార్యదర్శి పిడి నిర్మల తెలిపారు. సీఎం కప్ టోర్నమెంట్స్ లో గెలుపొందిన విద్యార్థులకు పిసిసి సభ్యుడు గజ్జి భాస్కర్ యాదవ్ బహుకరించారు. ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయురాలు ఇందిర, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో గుడ్లను పంపిణీ చేసిన సర్పంచ్ శంకర్



**దోమ ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధి లోని కేసిలమ్మ తండా అంగన్వాడి కేంద్రంలో గుడ్లను పరిశీలించిన సర్పం చ్ శంకర్. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ , గర్భిణీలు ఉన్నారు.

## పదవి విరమణ పొందిన ప్రభుత్వ అధికారికి ఘనంగా సన్మానం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** నాగాసాని పాండు ముదిరాజ్ (TSSPDCL) తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌లో ప్రభుత్వ ఉద్యోగంలో నిజాయితీగల సేవలు అందించి పదవీ విరమణ పొందిన సందర్భంగా డిపార్ట్‌మెంట్ల అధికారులు, సీనియర్ ఆఫీసర్స్, సహా ఉద్యోగులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా దిశ కమిటీ సభ్యులు బిజెపి మహిళా మోర్చా సీనియర్ నాయకులు కే సుజాత, మీడియా కన్సల్టెంట్ చిట్ల శివ కుమార్ ముదిరాజ్ ఇతరులు హాజరై నాగాసాని పాండు ముదిరాజ్‌కి సన్మానించి వారికి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. పాండు క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారు. వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. వారికి నాగసాని కుటుంబ సభ్యులు, బంధువుల అందరూ సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## కృత్రిమ మేధ యుగంలో విద్యార్థుల కెరీర్ సన్నద్ధతపై దృష్టి

### అపోలో - లెస్టర్ విద్యా సదస్సు




**ఖైరతాబాద్ (జనంసాక్షి) :** కృత్రిమ మేధ యుగంలో అంతర్జాతీయ కెరీర్ అవకాశాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ది అపోలో యూనివర్సిటీ, యూకేకి చెందిన యూనివర్సిటీ ఆఫ్ లెస్టర్ ఆధ్వర్యంలో ది పార్క్, సోమాజిగూడలో 'అపోలో - లెస్టర్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2026' నిర్వహించాయి. 'ఏఐ యుగంలో గ్లోబల్ కెరీర్లు' థీమ్తో జరిగిన ఈ సదస్సు 2030 నాటికి ఉద్యోగ రంగంలో విద్యార్థులు పెంపొందించుకోవాల్సిన నైపుణ్యాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ లెస్టర్ ప్రొవోస్ట్ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెన్రియెట్టా ఓ కానర్ మాట్లాడుతూ ఈ సదస్సులో భాగం కావడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. అపోలోతో ఈ భాగస్వామ్యం కేవలం సంప్రదాయ ఉన్నత విద్యకే పరిమితం కాదన్నారు. యూనివర్సిటీ ఆఫ్ లెస్టర్‌లో ఉపాధి నైపుణ్యాలను పాఠ్యప్రణాళికలో భాగం చేస్తున్నామన్నారు. కేవలం సిద్ధాంతాలు బోధించడం లేదన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కెరీర్‌కు అవసరమైన నైపుణ్యాలు అందించడానికి అన్ని అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో వంద గంటల పని సంబంధిత అభ్యాసాన్ని అంతర్భాగం చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ది అపోలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వినోద్ భట్ మాట్లాడుతూ ప్రస్తుతం వరల్డ్ ఎడ్యుకేషన్ అనేది పాస్‌పోర్ట్‌పై పడే ముద్ర కాదన్నారు. ఆలోచనా దృక్పథంలో రావాల్సిన మార్పు అన్నారు.

## ఓయూ వర్సిటీలోని బస్తీల సమస్యలపై సుదీర్ఘ చర్చ

### శాశ్వత పరిష్కారం కోరుతూ వీసీతో డిప్యూటీ మేయర్ భేటీ



**ఉప్పల్, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) :** దేశంలోనే ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థగా గుర్తింపు పొందిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో గత కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న తొమ్మిది బస్తీల ప్రజల సమస్యలు మరోసారి చర్చకు వచ్చాయి. సోమవారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మాలుగారంను కలిసి బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని తొమ్మిది బస్తీల్లో నివసిస్తున్న ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా మంచినీటి సరఫరా లోపం, దెబ్బతిన్న రహదారులు, నిరంతర విద్యుత్ అంతరాయాలు, పక్కా గృహాల లేమి వంటి తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా వీసీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వాలు, అధికారులు మారుతున్నప్పటికీ ఈ బస్తీల సమస్యలకు ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తు చేస్తూ, ఈ విశ్వవిద్యాలయం దేశ విద్యా రంగానికి అందిస్తున్న సేవలు అమూల్యమని పేర్కొన్నారు. అయితే, యూనివర్సిటీ ప్రాంగణంలోనే ఇన్నేళ్లుగా కొనసాగుతున్న ఈ బస్తీల సమస్యలు విద్యా వాతావరణానికి, యూనివర్సిటీ అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులకు తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం అవసరం అని డిప్యూటీ మేయర్ స్పష్టం చేశారు. ఈ తొమ్మిది బస్తీలు కలిపి సుమారు 72 నుంచి 80 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయని, దీని వల్ల యూనివర్సిటీ భద్రత, విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రభావితమవుతున్నాయని వివరించారు. ఈ సమస్యకు పర్మనెంట్ సొల్యూషన్‌గా, బస్తీ ప్రజలకు సమీప ప్రాంతంలోనే సుమారు ఐదు ఎకరాల స్థలంలో డబుల్ బెడ్‌రూమ్ పక్కా ఇళ్లను నిర్మించి పునరావాసం కల్పించాలని ప్రతిపాదించారు. ఇలా చేస్తే మిగిలిన సుమారు 70 ఎకరాల విలువైన భూమి పూర్తిగా ఉస్మానియా యూనివర్సిటీకి చెందుతుందని, యూనివర్సిటీ అభివృద్ధి అవసరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇన్నేళ్లుగా అక్కడే నివసిస్తున్న బస్తీ ప్రజలకు తగిన న్యాయం జరుగుతుందని, అదే సమయంలో యూనివర్సిటీ క్యాంపస్ సరిహద్దులు స్పష్టంగా ఏర్పడి భద్రత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం, ఉస్మానియా యూనివర్సిటీ యాజమాన్యం, జిహెచ్ఎంసీ సమన్వయంతో ఈ అంశంపై తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ,"ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ నగరానికి గర్వకారణం. ఇక్కడి అభివృద్ధికి అడ్డంకిగా మారిన సమస్యలను రాజకీయాలకు అతీతంగా, మానవతా దృక్పథంతో పరిష్కరించాలి. బస్తీ ప్రజలకు న్యాయం జరిగేలా, యూనివర్సిటీ భవిష్యత్ అవసరాలు దృష్టిలో ఉంచుకుని శాశ్వత నిర్ణయం తీసుకోవాలి" అని అన్నారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మాలుగారం ఈ ప్రతిపాదనలను సానుకూలంగా స్వీకరిస్తూ, సంబంధిత ప్రభుత్వ శాఖలతో సంప్రదించి పూర్తి నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ భేటీతో ఉస్మానియా యూనివర్సిటీలోని తొమ్మిది బస్తీల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడిందని బస్తీ వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## క్యాన్సర్ బాధితులకు అండగా క్యూర్ ఫౌండేషన్, అపోలో క్యాన్సర్ సెంటర్స్

### ఘనంగా 'లైట్ ది నైట్' వేడుకలు





**హైదరాబాద్ (జనంసాక్షి) :** క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యంగా క్యూర్ ఫౌండేషన్, అపోలో క్యాన్సర్ సెంటర్స్ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్ గోల్ఫ్ కంట్రీ క్లబ్‌లో వరల్డ్ క్యాన్సర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. 'లైట్ ది నైట్' పేరుతో జరిగిన ఈ కార్యక్రమంలో క్యూర్ ఫౌండేషన్ తన 23వ వార్షికోత్సవాన్ని కూడా జరుపుకుంది. ఈ వేడుకలో భాగంగా ప్రత్యేక ర్యాంప్ వాక్ నిర్వహించారు. క్యాన్సర్ బాధితులకు సంఘీభావం తెలుపుతూ పలు ప్రముఖ జంటలు, విశిష్ట వ్యక్తులు ఈ ర్యాంప్‌పై నడిచారు. ఈ కార్యక్రమంలో సీవీ ఆనంద్, లలిత ఆనంద్, పుల్లెల గోపీచంద్, లక్ష్మి, డాక్టర్ గురువారెడ్డి, డాక్టర్ భవాని, జయేష్ రంజన్, రుచి రంజన్, రాజీవ్ రెడ్డి, మంజుల, సురేష్ రెడ్డి (ఎంపీ), పద్మజ, డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి, డాక్టర్ శశి, వికాస్ రాజ్, శైలజ, అజితా రెడ్డి, యోగేష్ పూరి, డాక్టర్ సమీర్ మహేంద్ర, రమ్మీ ఆజాద్ సమాజంలో అవగాహన కల్పించేందుకు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకకు బాలీవుడ్ నటి క్యాన్సర్ విజేత మనీషా కొయిరాలా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. క్యాన్సర్‌ను జయించిన చిన్నారులతో కలిసి ఆమె ర్యాంప్ వాక్ చేయడమే కాకుండా, పద్మశ్రీ అవార్డు గ్రహీత, క్యూర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, హైదరాబాద్ అపోలో క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పీ విజయ్ ఆనంద్ రెడ్డితో కలిసి అందరిలో స్ఫూర్తిని నింపారు. ప్రముఖ గోల్ఫ్ క్రీడాకారులు ప్రొఫెషనల్ మోడల్స్‌తో సాగిన ర్యాంప్ వాక్ ఆహూతులను ఉర్రూతలూగించింది. ఈ ప్రదర్శనలో మిసెస్ ఇండియా శిల్పా రెడ్డి 'షోస్టాపర్'గా నిలిచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా సినీ నటి మనీషా కోయిరాల మాట్లాడుతూ 'క్యాన్సర్' ఈ పదం వినగానే మనలో కలిగే మొదటి భావన భయం అన్నారు. ఆ భయం ఎలా ఉంటుందో నాకు బాగా తెలుసన్నారు. ఈ పిల్లలతో కలిసి నడుస్తున్నప్పుడు ఆ భయం కనిపించలేదన్నారు. ధైర్యం, ఆశ, నమ్మకం, విశ్వాసం కనిపించాయన్నారు. డాక్టర్ రెడ్డి అందిస్తున్న సేవలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. క్యాన్సర్తో ఏ ఒక్క పేద బిడ్డా వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో క్యూర్ ఫౌండేషన్ ఎంతో మంది చిన్నారులకు సహాయం చేస్తోందన్నారు. మనమందరం కలిసికట్టుగా ఉంటే క్యాన్సర్‌నే కాదని, ఎలాంటి పరిస్థితులనైనా జయించవచ్చని పేర్కొన్నారు. డాక్టర్ పీ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ తమ బిడ్డలను కాపాడుకోవాలన్న ఆశ ఉన్నప్పటికీ, చికిత్సకు అయ్యే ఖర్చును భరించలేని నిస్సహాయ స్థితిలో ఉన్న తల్లిదండ్రులను చూసినప్పుడు కలిగిన ఆవేదనే 'క్యూర్ ఫౌండేషన్' స్థాపనకు దారితీసిందన్నారు. ఇరవై మూడేళ్ల ప్రయాణాన్ని తిరిగి చూసుకుంటే ఎంతో సంతృప్తిగా, గర్వంగా ఉందన్నారు. ఎందరో ఉదారత కలిగిన దాతల సహకారంతో ఇప్పటివరకు 1,500 మందికి పైగా చిన్నారులు క్యాన్సర్‌ను జయించేలా చేశామన్నారు. ఆ పిల్లల అచంచలమైన ధైర్యం, యువ జీవితాల్లో చిరునవ్వులు నింపేందుకు నన్ను నిరంతరం ప్రేరేపిస్తూనే ఉంటుందన్నారు. నిధుల కొరత కారణంగా ఏ ఒక్క బిడ్డకు చికిత్స అందకుండా పోకూడదనే లక్ష్యంతో పునరావాసం, పరిశోధన, విద్య పట్ల క్యూర్ ఫౌండేషన్ కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రయాణంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, రాయితీతో కూడిన చికిత్స, మరెన్నో విధాలుగా అపోలో క్యాన్సర్ సెంటర్స్ అందిస్తున్న సహకారం అమూల్యమైనదని తెలిపారు.

## ముగిసిన 'రామాయణ కల్పవృక్షం' మహా సాంస్కృతిక మహోత్సవం

### బ్రహ్మశ్రీ చాగంటి ప్రవచనంతో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక చింతన





**హైదరాబాద్ (జనంసాక్షి) :** మహా సాంస్కృతిక మహోత్సవం 'రామాయణ కల్పవృక్షం' వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. చివరి రోజు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు హనుమత్ దర్శనమైన రామమృత ప్రవచనంతో ప్రారంభమైంది. హనుమంతుడిలో భక్తి, శక్తి, ఆధ్యాత్మికతతో సాగిన ఈ ప్రవచనం భక్తులను ఆధ్యాత్మిక చింతనలో ముంచెత్తింది. ప్రముఖ రచయిత, చరిత్రకారుడు టీఎస్ కృష్ణన్ 'చరిత్రను పునరుద్ధరించడం, నాగరికత గుర్తింపును తిరిగి పొందడం' అనే అంశంపై మాట్లాడారు. దక్షిణ భారత దేవాలయాలు, శాసనాలు, సాహిత్యంపై తన పరిశోధనల ద్వారా చరిత్రపై అవగాహన ఎంత అవసరమో వివరించారు. ప్రధానమంత్రి మ్యూజియం, లైబ్రరీ, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. 'హిందూ పేరెంటింగ్' వ్యవస్థాపకురాలు, రచయిత్రి రేఖ అచ్యుతుని ధార్మిక పేరెంటింగ్పై మాట్లాడారు. ఆధునిక విద్య, జీవనశైలితో మన సాంస్కృతిక విలువలను, నైతికతను పిల్లలకు ఎలా అందించవచ్చో తెలిపారు. సంప్రదాయబద్ధమైన పెంపకాన్ని కోరుకునే తల్లిదండ్రులకు ఆమె మాటలు ఎంతో స్ఫూర్తినిచ్చాయి. అత్యంత ఉత్సాహంగా సాగిన క్విజ్ ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ మూడు రోజుల ఉత్సవంలో చర్చించిన రామాయణ గాథలు, కీలక అంశాలను పురస్కరించుకుని అడిగిన ప్రశ్నలు ప్రేక్షకులలో ఆలోచనలను రేకెత్తించడమే కాకుండా రామాయణ ఇతివృత్తాన్ని అర్థం చేసుకునేలా చేశాయి. సెంట్రల్ సంస్కృత యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీనివాస వరఖేడి 'మర్యాద, ధర్మం: రామాయణం అందించే శాశ్వత సందేశం' అంశంపై మాట్లాడారు. రామాయణంలోని నైతికత, ఆధునిక సమాజానికి ఎంత ఆవశ్యకమో వివరించారు. ఈ వేడుకలో 'కర్ణాటిక్ 2.0' బృందం అందించిన 'ట్రెడిషన్ రీఇమాజిన్డ్' క్లాసికల్ ఫ్యూజన్ కచేరీతో ముగిశాయి. మ్యూజిక్ ప్రొడ్యూసర్, ఐప్యాడ్ పర్ఫార్మర్ మహేష్ రాఘవన్ నేతృత్వంలోని ఈ బృందంలో వయోలిన్ శ్రవణ్ శ్రీధర్, గానం శరణ్య శ్రీనివాస్, మృదంగం, కొన్నకోల్ అక్షయ్ అనంతపద్మనాభన్, నాదస్వరం మైలై కార్తికేయన్, తవిల్ సునీల్ కుమార్ ఉన్నారు. సంప్రదాయ కర్ణాటక సంగీతాన్ని నేటి తరానికి నచ్చేలా అందించిన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.